కథ

# మృగధర్మం

ప్రశాంతమైన లోయలమధ్య అందంగా..పచ్చగా అలరారే కొండల మధ్య..నాగరికతకి దూరంగా..అమ యకత్వానికి దగ్గరగా విలసిల్లుతున్న ఆ పల్లె పేరు..అడవి వరం!

ఆ వూరికి నిన్న మొన్నటి వరకు అడవే వర  అడవి తల్లిని నమ్ముకుని జీవించే ఆ అమాయక జన జీ తంలోకి హఠాత్తుగా ప్రవేశించిందొక చిరుత! అది పెట్టి  చిచ్చు ఈరోజు వారి గూడెంలో దీపం వెలగనివ్వడం లేదు.. ండెల్లో భయం పోనివ్వడం లేదు.

అడవిలో దొరికే పుట్టతేనె..చింతపండు..వంటి  వసర సరకులు కష్టపడి తేనెటీగల్లా సేకరించి..వారానికో  తమ పల్లెకి కొన్ని కిలోమీటర్ల దూరంలో జరిగే సం  విక్ర యించి...అ వచ్చిన డబ్బుతో తమకి కావల్సిన సా  ష్లు కొని తెచ్చుకుని జీవనం సాగిస్తారు అవూరి జనం! అలా  యిగా సాగిపోతున్న వారి ప్రశాంత జీవితం ఓ రాత్రి-చిరు  రాకతో గులకరాయి పడ్డ చెరువులా కలవరపడింది.

పక్కనున్న అడవిలోంచి వచ్చిందో..జూ అధికారుల నిర్లక్ష్యం వలన బయటపడిందో తెలియదు గానీ..ఆ చిరుత ఆరోజు నుండి అక్కడ వీరవిహారం చేయసాగింది.

ఆ వూరి జనం సంబంధిత అధి కారుల్ని కలిసి ఎన్నిసార్లు మొరపెట్టు కున్నా సుఖం లేకపోయింది. రోజుకో బర్రెనో..గొర్రెనో..ఆవునో...మేకనో..చిరుత ఎత్తుక పోతూనే వుంది.

ఓరోజు- అడవికెళ్ళి కట్టెలు కొట్టుకుంటున్న వ షి నెత్తు కుపోవడంతో-ఆ వార్త పత్రికల్లో పతాక శీర్షికల్లో చో  చేసుకో వడంతో అధికారగణంలో చలనం కలిగింది.

అసలే ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఇటువ  ి పరిస్థి తుల్లో ప్రతిపక్షాలకి 'చిరుత' ఆయుధం కాకూడదు. అందుకే వెంటనే సంబంధిత మంత్రి మహదేవని పిలిచి చి  త వ్యవ హారం తేల్చమన్నారు ముఖ్యమంత్రిగారు.

మహదేవకి కూడా చాన్నాళ్ళుగా పనిలేక గో  గిల్లు కుంటూ ఇంట్లో కూర్చోవడమో..మైకులు విరు  కుంటూ అసెంబ్లీలో గొడవపడ్డమో తప్ప ఇలా ప్రత్యక్షంగా  నంలోకి వెళ్ళడం తెలీదు.

అందులోనూ...అందమైన లోయలతో..కొండల  అమా యకమైన పల్లె ప్రజల మధ్య గడిపే అవకాశం రా  ం అదృ ష్టంగా భావించాడు.

అందుకే- ముఖ్యమంత్రిగారు ఆదేశించి  తడ వుగా-''తప్పక దాన్ని పట్టి 'జూ' అధికారులకి  ప్పగిస్తాం సార్! దొరక్కపోతే చంపుతాం'' అని ముఖ్యమ  త్రిగార్కి వాగ్దానం చేసి తమ అనుచరవర్గంతో బయలుదేరా

మంత్రిగారి జీపు మట్టిరోడ్డు మీద పయనిస్తోం  చుట్టూ పచ్చటి పొలాలు..దూరంగా..నునుపైన కొండలు..  కాశంలో ఎగురుతున్న పక్షులు..గలగలా  పారే చిన్న  న్న సెల యేర్లు కొండల మధ్య ఒదిగిపోతున్న సూర్యుడు.   మంద లతో ఇంటికెళ్తున్న పశుకాపర్లు.గూళ్లకి చేరుతున్న  ల కిల కిలా రావాలు..చాలా ఆహ్లాదంగా ఉంది వాతావర  ! మహ దేవ మనసు ఆనందంతో గాలిలో దూదిపింజెలా తే  తోంది.

ఆ జీపులో మంత్రి మహదేవతో బంట్రోతులు..అనుచర గణం..అధికారగణం ఉన్నారు.

మంత్రిగారి రాక గురించి ముందే తెల్సుకున్న ఫారెస్ట్ సిబ్బంది ఎదురేగి మంత్రిగారిని సకల రాజలాంఛనాలతో స్వాగతం చెప్పారు.

మంత్రిగారి బసకై గెస్ట్ హౌస్ సిద్ధం చేసారు. గెస్టుహౌస్ చాలా అందంగా..ముచ్చటగా మెరుస్తోంది. మహదేవ పరమా నంద భరితుడయ్యాడు.

''సెక్రటరీ..స్నానాలు అయ్యేసరికి మన 'ఏర్పాట్లు'- చూడు. వారం రోజుల్లో చిరుతని ప్రాణాలతోగానీ..చంపిగానీ పట్టుకోవాలి. లేకపోతే ముఖ్యమంత్రిగార్కి ముఖం చూపిం చలేం!'' అన్నాడు.

సెక్రటరీ ''ఎస్సార్'' అని వెళ్ళిపోయాడు.

★★★

ఆ సాయంత్రం- గ్రామస్తులతో బహిరంగ సభ జరి గింది.

వేదిక మీద మహదేవ ఫారెస్ట్ ఆఫీసరు ఆసీనులయ్యారు. ప్రజలంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

''అయ్యా! ఆ షాయదారి పులి ఎక్కడ్నుంచి వచ్చిందో తెలియదు. అనుకోకుండా మా బతుకుల్లో చిచ్చు పెట్టింది..ఆ పులిని పట్టుకుని మమ్మల్ని ఈ గండం నుండి గట్టెక్కిం చండి!''

ఇంచుమించు అందరిగోడు ఒకటే! ఒకరి తర్వాత ఒకరు..ఆవుపోయిందని..మేకని తినేసిందని..మనిషిని గాయ పరిచిందని..ఇలా..అందరిదీ ఒకటే సారాంశం!

మంత్రిగారికి విసుగ్గా ఉంది. అందరి విజ్ఞాపనలు అయ్యాక లేచి గొంతు సవరించుకుని చెప్పారు-

''సోదర సోదరీమణులారా..మీ అందరిది ఒకటే సమస్య. ఇక్కడున్న అటవీశాఖ వారికి గట్టిగా చెప్పడం జరి గింది. ఎలాగైనా ఆ చిరుతని పట్టుకుంటామని హామీ ఇస్తు న్నారు. ఒకవేళ ప్రాణాలతో బంధించలేని పక్షంలో చంపి అయినా మీకు చిరుత బారి నుండి రక్షణ కల్పిస్తామని ఈ సభా ముఖంగా మనవి చేసుకుంటున్నాను!'' అని కూర్చున్నాడు.

చిరుతచావు అనే మాట వినబడేసరికి గొర్రెల్లాంటి  ఆనందంతో చప్పట్లు చరిచాడు.

అలా చప్పట్లు చరుస్తుండగా..జనంలో తటిల్లతలా చక్కటి కనుముక్కు తీరుతో..శాపవశాత్తూ కొండల్లో తిరుగు తున్న దేవకన్యలా..ఆమె!

మంత్రి మహదేవ అవాక్కై చూస్తుండిపోయాడు.

ఈ మారుమూల పల్లెల్లో ఇంత అందమా?! అంతమందిలో కొట్టొచ్చినట్టు కన్పిస్తూ..అక్కడి ప్రకృతి సోయగాలతో పోటీపడుతూ..అమాయక మైన ముద్దు నగుమోముతో-

జాకెట్టు లేని స్తనద్వయం పైట చాటు ఇమడలేక అవస్థ పడుతుంటే..చిరుత చస్తుందన్న ఆనందంతో చప్పట్లు చరుస్తూ ఆ ఒళ్ళు తెలియని సంతోషంతో..ఇంకా అందంగా మెరిసిపోతూ..ఆమె!

మహదేవ సెక్రటరీ చెవిలో ఏదో చెప్పాడు.

క్షణాల్లో యంత్రాంగం అప్రమత్తమైపోయింది. అరగం టలో మంత్రిగారి గెస్టుహౌస్‌లో..ఫారెస్ట్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్, సిబ్బంది అందరూ చేతులు కట్టుకుని నించున్నారు.

మంత్రిగారు గొంతు సవరించుకున్నారు.

''చూడవయ్యా ఆఫీసరూ..ఈ రెండు రోజులు ఇక్కడ నాకు వంట చెయ్యడానికి..ఒక ఆడ మనిషి కావాలి. ఆ ఏర్పా ట్లేవో చూడు'' అన్నాడు.

ఆఫీసరు చేతులు పిసుక్కుని చెప్పాడు.

''సార్..ఇక్కడి మనుషులు అడవి మనుషులతో సమానం. వీళ్ళకి ఉడికితే చాలు. రుచి గురించి పట్టించుకోరు. అలాంటి వారి చేతి వంట..''

ఆఫీసర్ని మధ్యలోనే అడ్డుకుని-

''మనవాళ్ళు మధ్యలో చెబుతూం టార్లేవయ్యా..మగాళ్లు ఎంత బాగా వండినా..ఆడదాని చేయి తగిలితే ఆ రుచే వేరు..సెక్రటరీ..ఆ పనేదో చూడు'' అన్చెప్పి లోనికి వెళ్ళిపోయాడు.

సెక్రటరీ ఆఫీసరు చెవిలో ఏదో చెప్పాడు.

ఆఫీసరు ఇన్స్పెక్టరు చెవిలో చెప్పాడు.

ఇన్స్పెక్టర్ నైట్ వాచ్‌మెన్‌ని పిలిచి చెప్పాడు.

''చూడ్రా...ఆ రత్తాల్ని నేను రమ్మంటున్నానని చెప్పి వెంటబెట్టుకురా-''

రాజుగారు తలచుకుంటే దెబ్బలకేం కొదవ?

మంత్రిగారు తలచుకుంటే మగువకేం కొదవ?

రత్తాలు గెస్టుహౌస్‌లో వంటవానికి కుదిరింది.

★★★

ఆ రాత్రి- ఎక్కడి నుండో చిరుత గాండ్రింపు వినపడింది.

గూడెంలో కలకలం బయలుదేరింది.

ఆ కలకలానికి ఫారెస్ట్ సిబ్బంది అప్రమత్తమైంది.

గదిలో కూర్చుని స్కాచ్ సేవిస్తున్న మహదేవ బయటికొ చ్చాడు.

జీపులో తుపాకులతో బయలుదేరుతున్న సిబ్బందితో-

''చూడండి..దాన్ని ప్రాణాలతో బంధించలేకపోతే షూట్ చేసి పారెయ్యండి. దాని చావో రేవో తేలిపోవాలి..'' అని ఆజ్ఞా పించాడు.

సిబ్బంది 'ఎస్సార్' అని జీపులో ముందుకు కదిలారు.

మహదేవ మళ్ళీ గదిలోకి వచ్చాడు.

కడుపులో వెచ్చగా ఫారిన్ విస్కీ, చలి చలిగా వాతావ రణం. కిచెన్‌లో రత్తాలు వంట చేస్తోంది.

ఆ చిరుత గురించి..నాగరీకుల గురించి పట్టించుకోని ఆ వనకన్య తన పనిలో నిమగ్నమైపోయింది.

అక్కడ తచ్చాడుతున్న నైట్‌వాచ్‌మెన్ మీద పడింది మహ దేవ దృష్టి.

''ఒరేయ్..నువ్విక్కడెందుకు? ఇంటికెళ్ళు?'' న్నాడు.

నైట్‌వాచ్‌మెన్ ఉలిక్కిపడ్డాడు.

''బాబూ..రత్తాల్ని ఒంటరిగా వదిలి వెళ్తే దా అమ్మా నాన్నా వూరుకోరండీ!'' అన్నాడు చేతులు కట్టుకుని.

''ఏంట్రా..ఇక్కడ దాన్ని నేనేం చేసుకుంటాను. వంట పని అయిపోగానే అరగంటలో వచ్చేస్తుంది!'' అప్ప సగం నిషా ఎక్కింది.

''బాబూ..వారి ఆచారం ప్రకారం వయసులో ఉన్న ఆడది పరాయి మగాడి దగ్గర ఒక రాత్రి ఉంటే ఇక దాని జీవితం ఆ




మగాడితో ముడిపడిపోతుంది!'' అన్నాడు.

''ఏవిట్రా..దానితో నేను కాపురం చేస్తానా? వెళ్ళు. ళ్ళి గూడెంలోకి చిరుత వచ్చింది. నీ పెళ్ళాం పిల్లల్ని చూసు'' అని ఆజ్ఞాపించాడు.

తప్పనిసరి పరిస్థితుల్లో అక్కడ్నించి కదిలాడతను.

రత్తాల్ని క్షేమంగా తీసుకొచ్చే పూచీ తనదని-

మంత్రిగారికి వంట చేయడమంటే మా ు కాదని..గూడెంలో వారి పరపతి పెరిగిపోతుందని రకరకా గా చెప్పి రత్తాలు తల్లిదండ్రుల్ని ఒప్పించి తీసుకొచ్చాడు.

ఇప్పుడు రత్తాల్ని పరాయి మగాడి దగ్గర వదిలి ట్టి చేతులతో వెళ్ళి దాని తల్లిదండ్రులకి తన ముఖం ఎలా చూపెడతాడు?

ఇంతలో మళ్ళీ చిరుత గాండ్రింపు!

ఆ నిశ్శబ్ద వాతావరణంలో అలలు అలలుగా తేలుతూ ఆ పల్లె ప్రజల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.

నైట్‌వాచ్‌మెన్ ఆలోచన రత్తాలు మీద నుండి చిరుతపులి మీదకి మళ్ళింది.

అమ్మో..ఇంట్లో నా భార్య పసి పిల్లలతో ఉంది. మంత్రిగారు పంపించెయ్యడం మంచిదైంది. క్షణాల్లో స్వార్థం పులి మానవత్వాన్ని మింగేసింది. నైట్‌వాచ్‌మెన్ అడుగులు ఇంటివైపు పడిపడిగా పడ్డాయి.

ఆ చీకటి రాత్రిలో..అటవీ శాఖ సిబ్బంది మొత్తం చిరుత వేటలో నిమగ్నమైంది.

మహదేవకి అప్పటికి నిషా పూర్తిగా ఎక్కింది

వంట పూర్తి చేసిన రత్తాలు-

''అయ్యగోరూ..నా పనైపోయింది. వస్తానండయ్యా!'' అంది చేతులు కట్టుకుని.

''రత్తాలు..ఇంత రాత్రి మీద ఇంటికేం వెళతావ్ గానీ..ఇక్కడే ఉండిపో..అసలే వూళ్ళోకి పులి వచ్చింది'' అన్నాడు.

పులి పేరెత్తగానే రత్తాలు భీతహరిణిలా వణికిపోయింది.

''అయ్యగోరూ..ఇంటికాడ మా అమ్మ అయ్యా-ముసిలోలే ఉండారు. నేనెట్టాగైనా పోవాలండీ!'' అంది వణుకుతున్న పెదవులతో.

ఆ పెదవుల వణుకు చూసిన మహదేవ మరిక ఆగలేకపోయాడు.

''రత్తాలు..నిన్ను చూసిన క్షణం నుండి నా మనసు మనసులో లేదు. ఈ ఒక్కరాత్రికి సుఖం అందించు. నీకు కోరింది ఇస్తాను. ఈ వూరికే మహారాణిని చేస్తాను. నా కోరిక కాదనకు'' మత్తుగా వూగుతూ అన్నాడు.

రత్తాలుకి మహదేవ మాటలర్థమవ్వలేదు. కానీ..ఏం చెయ్యబోతున్నాడో అర్థమైంది.

చుట్టూ చీకటి. గెస్ట్‌హౌస్‌లో తను ఒక్కర్తి. గట్టిగా అరిచినా పలికే నాథుడు లేడు. అంత బలమైన, అందులోను తాగి నిషాలో ఉన్న మంత్రిగార్ని ఎదిరించడమంటే మాటలు కాదు. కాళ్ళు పట్టుకునో..వేళ్ళు పట్టుకునో ఈ గండం నుండి బయట పడాలి. అంతే!

''అయ్యగోరూ...మీ కూతుర్లాంటిదాన్ని..నన్నన్యాయం సెయ్యకండి..మీరు కోరుకుంటే కోటి మంది వత్తారు!'' అంది.

''నిజమే. కోటి మంది వస్తారు. వాళ్ళెవరూ నీ కాలిగోటికి సరిరారు!'' అంటూ చెయ్యి పట్టుకు లాగాడు.

ఆ లాగుడుకి రత్తాలు మహదేవ గుండెకి హత్తుకుంది.

రత్తాలు ప్రతిఘటించింది. ఏడ్చింది. మొత్తుకుంది. అయినా ఆ కసాయి గుండె కరగలేదు. పులికోరల మధ్య చిక్కుకున్న జింక పిల్లలా రత్తాలు గిజగిజలాడింది.

అప్పుడు-హఠాత్తుగా..మెరుపు మెరిసినట్టు జరిగిందా సంఘటన!

గాండ్రు..గాండ్రు..గాండ్రు

మహదేవ మత్తు దిగిపోయింది. ఒక్కసారిగా రత్తాలుని వదిలేసాడు. రత్తాలు జింక పిల్లలా చెంగున దూకి వంటగదిలోకి దూరి తలుపేసుకుంది.

ఎదురుగా..భీకరంగా..గాండ్రిస్తూ..చిరుతపులి!

మహదేవకి ముచ్చెమటలు పట్టాయి. గట్టిగా అరిచాడు. కేకలు వేసాడు. చుట్టూ ఎవరూ లేరు.

''రత్తాలూ..రక్షించు..నన్ను కాపాడు..నీ తండ్రిలాంటి వాడ్ని'' తుపాన్‌లో కొట్టుకుపోతున్నవాడు గడ్డి పరకపట్టుకున్నట్టు..ఆర్తనాదం.

చిరుత ఒక్కసారిగా దూకి మహదేవని నోట చిక్కించుకుని..అమాంతం కిటికీలో నుండి దూకి చీకట్లో కలిసిపోయింది. ఏం జరిగిందో అర్థంకాని రత్తాలు భయంతో నిశ్చేష్టురాలైపోయింది.

★★★

మర్నాడు-అన్ని దినపత్రికలలో ముఖ్యమంత్రిగారు-

''అడివివరం గ్రామ ప్రజల్ని రక్షించడానికెళ్ళిన మా మంత్రిగారు చిరుతతో భయంకరంగా పోరాడి ప్రాణాలర్పించారు. మా ప్రభుత్వం ప్రజలకోసం ప్రాణాలర్పించడానికైనా సిద్ధం అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?'' అని ప్రకటించారు.

అవునుమరి-చిరుతపులిది మృగధర్మం!

ముఖ్యమంత్రిగారిది-రాజకీయ ధర్మం!!

★

**లోగిశ లక్ష్మీనాయుడు**